ప్రజాశక్తి

శనివారం 19 ఏప్రిల్ 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

ఎక్కడ చూసినా

బర్లీ పొగాకు నిల్వలే.!

- పొగాకు కొనకపోవటానికి కేంద్ర ప్రభుత్వమే కారణం
- రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య విమర్శ



రైతులతో మాట్లాడుతున్న రైతుసంఘం, కౌలు రైతుసంఘం నేతలు

ప్రజాశక్తి-పంగులూరు, పర్చూరు

రైతుల ఇళ్లలో ఎక్కడ చూసినా బర్లీ పొగాకు నిల్వలే కనపడుతున్నాయని, వాటిని అమ్ముకోవటం కోసం ఎదురుచూస్తున్న రైతాంగానికి రోజురోజుకూ నిరాశ ఎదురవుతోందని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కష్ణయ్య అన్నారు. ఈ సంవత్సరం పొగాకు కొనకపోవడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే కారణమని విమర్శించారు. శుక్రవారం నాడు పర్చూరు, చిననందిపాడు, అడుసుమల్లి ఎస్సీ కాలనీ తదితర గ్రామాల్లో, ఇంకొల్లులోని మండలంలోని దుద్దుకూరు, పంగులూరు మండలంలోని చందలూరు, పంగులూరులో కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబుతో కలిసి పర్యటించారు. బర్లీ పొగాకు రైతులను పరామర్శించి, పొగాకు నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంగులూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నెల రోజుల క్రితం పార్లమెంట్‌లో బిజెపి ప్రభుత్వం కొత్త మార్కెట్ చట్టాన్ని తీసుకొచ్చిందని, ఈ చట్టం కారణంగానే ఈ సంవత్సరం పొగాకు కొనుగోలను ఆపేశారని అన్నారు. ఈ చట్టం ప్రకారం మార్కెట్ ఇంటర్వెన్సీకి కేంద్ర ప్రభుత్వం నిధులు సున్నా చుట్టిందని, గత సంవత్సరం రూ.7500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈ సంవత్సరం ఒక రూపాయి కూడా కేటాయించ లేదని పేర్కొన్నారు. మార్కెట్ నుంచి కేంద్ర ప్రభుత్వం బయటకు వచ్చిందని, అందువల్లనే కంపెనీలు కొనుగోలును ▶ 2లో

మొక్కుబడిగా స్వచ్ఛ దివస్

- స్వచ్ఛత పేరుతో వెచ్చిస్తున్న రూ.కోట్ల నిధులు వృథా
- చీరాల, రామాపురంలో సాలీడ్‌గా వేస్ట్ అయిన నిధులు రూ.10 కోట్లు
- రామాపురం వద్ద నిరుపయోగంగా వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రం



నిర్వహణ కేంద్రంలో చెత్తను తగలబెడుతున్న వైనం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం నిర్దేశించింది. స్వచ్ఛభారత్-స్వచ్ఛత మిషన్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించింది. కాగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెత్తను దహనం చెయ్యకూడదు. ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలలో చెత్త లేకుండా పరిశుభ్రపరచాలి. తొలగించిన చెత్తను నిబంధనల మేరకు చెత్త సంపద కేంద్రాలకు పంపాలి. కానీ ఆచరణలో ఇవేవీ అమలు కావడం లేదు. జిల్లాలోని అన్ని పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన చెత్త నిర్వహణ కేంద్రాలు పేరుకు మాత్రమే ఉండి నిరుప యోగంగా ఉన్నాయి. అధి కారులు ప్రతి మూడో శనివారం ఏదో ఒక ప్రాంతాన్ని ఎన్నుకోవడం అక్కడ చీపుర్లు పట్టి ఊడ్వడం, కొన్ని మొక్కలు నాటడం, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అన్నట్లు అయ్యింది.

స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ చీరాల కార్యక్రమాలకు తూట్లు పొడవడంలో చీరాల పురపాలక సంఘం ఉదాహరణగా నిలుస్తోంది. చీరాల పట్టణం నుంచి రోజువారీగా వచ్చే వ్యర్థాలను తడి, పొడి చెత్తలుగా వేరు చేసి ఎరువును తయారు చేసేందు కోసం పట్టణానికి దూరంగా రామాపురం వద్ద 15 ఎకరాల్లో ఘన వ్యర్థపదార్థాల నిర్వహణ కేంద్రాన్ని (సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) చీరాల పురపాలక సంఘం వారు ఏర్పాటు చేశారు. ఇందుకోసం ఇప్పటి వరకు సుమారు రూ.10 కోట్ల వరకు వ్యయం చేశారు. పట్టణంలో ప్రతిరోజూ సేకరించిన చెత్తను పారిశుధ్య కార్మికులు తడి, పొడి చెత్తగా వేరు చేసి ఇక్కడకు తరలించాల్సి ఉంది. కానీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చెత్తను ట్రాక్టర్ల ద్వారా రామాపురంలోని కేంద్రానికి తరలించి తగలబెట్టడమే తమ పనిగా చేస్తూ వచ్చారు.

చెత్తను తగలబెట్టకూడదు అనేది ప్రాథమిక సూత్రం. దీన్ని చీరాల మున్సిపల్ అధికారులు తుంగలో తొక్కారు. పట్టణం నుంచి సేకరించి టన్నులకొద్దీ చెత్తను నెలల తరబడి తగలబెట్టేస్తున్నారు. ఈ కేంద్రాన్ని పరిశీలిస్తే చెత్త తగలబడి పోతూ పొగలు విరజిమ్ముతున్న దృశ్యంతో ▶ 2లో



మార్కాపురంలో ముస్లిం సోదరులు చేపట్టిన భారీ ర్యాలీ

వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ..

ముస్లిముల భారీ ర్యాలీ

- సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్



ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

వక్ఫ్ బోర్డు అధికారాలను నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ శుక్రవారం మార్కాపురం వక్ఫ్ పరిరక్షణ సమితి జేఏసీ ఆధ్వర్యంలో భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక కంభం సెంటర్‌లోని ముస్లిం షాదీఖానా నుంచి మొదలైన ర్యాలీ గడియార స్తంభం, దోర్నాల బస్టాండ్, కోర్టు కూడలి మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. జాతీయ జెండాలను చేతపట్టుకొని.. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన వక్ఫ్ చట్ట సవరణను వెంటనే వెనక్కు తీసుకోవాలని నినదిస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రధాన సెంటర్లో అరగంట పాటు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 'ఒకే దేశం.. ఒకే చట్టం' అంటూ ఎన్నికల్లో విస్తృత ప్రచారం చేసిన మోదీ, ఎన్నికల్లో గెలిచిన అనంతరం వక్ఫ్ బోర్డు సవరణ చట్టం పేరుతో ముస్లిములను ఇబ్బంది పెట్టే ప్రక్రియకు పూనుకోవ డం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు బిల్లు ▶ 2లో



సిలువ మోస్తూ పాదయాత్ర చేస్తున్న ఆర్‌సిఎం చర్చి విశ్వాసులు

ఘనంగా గుడ్‌ఫ్రైడే

సిలువ మోస్తూ.. పాదయాత్ర

ప్రజాశక్తి-చీరాల

క్రైస్తవులు ఎంతో పవిత్రంగా జరుపుకునే గుడ్‌ఫ్రైడే వేడుకలు శుక్రవారం పలు ప్రార్థన మందిరాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చీరాల పట్టణంలోని మరియమ్మ పేటలోని పునీత అంథోని ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఆర్‌ఓబిపై నుండి చర్చి వరకు పాదయాత్ర నిర్వహించారు. గుడ్‌ఫ్రైడే విశిష్టతను విశ్వాసులకు వివరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గుడ్ ఫ్రైడే సూచికంగా ఆనాడు ఏసు ప్రభువు శిలువను మోసిన విధానాన్ని.. కళ్లకు కట్టినట్లుగా పురవీధులలో ప్రదర్శించారు.



పెద్దారవీడు పోలీస్‌స్టేషన్ వద్ద పరిశీలిస్తున్న ఎస్పీ దామోదర్

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం

▶ మెయిన్ 5లో

మొక్కుబడిగా 'స్వచ్ఛ దివస్'

(మొదటిపేజీ తరువాయి)

అక్కడి పరిస్థితులు భయానకంగా ఉంటాయి. ఎరువుల తయారు, వ్యర్ధాల వేరు కోసం ఏర్పాటు చేసిన గదులు, తొట్లు, ప్లాట్‌ఫారాలు దుర్వాసనతో ఉంటాయి. కొబ్బరి బొండాల నుంచి పీచు తీసేందుకు ఇక్కడ ఏర్పాటు చేసిన యంత్రం, అరటి గెలలను ముక్కలు చేసి ఎరువు తయారీకి వీలుగా చేయడం లేదా వాటి నుంచి పీచు తీయడం కోసం తెచ్చిన యంత్రం, తడి చెత్త నుంచి ఎరువు తయారయిన అనంతరం పొడిగా ఉన్న ఎరువును గ్రేడింగ్ చేసేందుకు తెచ్చిన యంత్రం, మెడికల్ వ్యర్ధాలను నిర్మూలన చేసేందుకు రూ.లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన యంత్ర పరికరాలు తుప్పు పట్టిపోయాయి. ఈ కేంద్రానికి తడి చెత్తను మాత్రమే తరలించాల్సి ఉండగా అన్ని రకాల వ్యర్ధాలను కూడా అక్కడికే తరలిస్తున్నారు.

హాస్పటల్ వ్యర్ధాలు, హానికర పదార్ధాలు కూడా ఉంటున్నాయి. పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా, భూగర్భజలాలు కలుషితం కాకుండా, భూమిలోకి ఎలాంటి రసాయనాలు చేరకుండా జాగ్రత్త తీసుకొని చెత్తను వేయాల్సి ఉండగా మున్సిపల్ అధికారులు ఇవేవీ పట్టించుకోకుండా పట్టణంలోని టన్నుల కొద్ది చెత్తను అక్కడ డంపింగ్ చేస్తూ తగలబెట్టేస్తున్నారు. ఒకప్పుడు స్వఛ్చాంధ్రలో రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచిన చీరాల పురపాలక సంఘం నేడు అధమస్థానంలో ఉంది. ఈ విషయమై జిల్లా అధికారులు చొరవ తీసుకొని రామాపురం ఘన వ్యర్ధపదార్ధాల నిర్వహణ కేంద్రాన్ని స్వచ్ఛతా కార్యక్రమాల అమలులో అయినా బాగు చేసే పనులను చేపట్టాల్సి ఉంది.

నేడు రామాపురంలో 'స్వచ్ఛ ఆంధ్ర.. '

బాపట్ల జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చీరాల రామాపురం బీచ్‌లో స్వఛ్ఛత కార్యక్రమాలను చేపట్టారు. బీచ్ క్లీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి జిల్లా ప్రత్యేక అధికారి కత్తిక శుక్లా, జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు.

ముస్లిముల భారీ ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి)

సవరణ వల్ల ముస్లిములకు తీవ్ర అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. ముస్లిముల ఆస్తులకు భద్రత లేకుండా చేయడమే వక్ఫ్ చట్ట సవరణ ముఖ్య ఉద్దేశమని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న ప్రతి పార్టీ పునరాలోచన చేయాలని అన్నారు. ముస్లిముల మదరసాలను, ఖబరస్తాన్లను, మసీదులను, వక్ఫ్ ఆస్తులను తమ వాళ్లకు కట్టబెట్టాలని ఈ చట్టాన్ని తెచ్చారని విమర్శించారు. చట్టసవరణను మేధావులు, అనేకమంది రాజకీయ నాయకులు విమర్శిస్తున్నప్పటికీ, వ్యతిరేకిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పాస్ చేయించిందని దుయ్యబట్టారు. ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం రద్దు చేసేంత వరకూ పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. వక్ఫ్ బోర్డులో 11 మందిలో ఏడుగురు ముస్లిమేతరులను చొప్పించినప్పుడు ఇక ముస్లిముల మాటకు విలువ ఏముంటుందని ప్రశ్నించారు. వక్ఫ్ ట్రిబ్యునల్‌ను నిర్వీర్యం చేసి, ప్రభుత్వం మాట వినే కలెక్టర్‌కు ఏ ఆస్తి ఎవరిదని నిర్ణయాధికారం ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. భారత రాజ్యాంగం ఇచ్చిన మౌలిక హక్కులకు విరుద్ధంగా ఉన్న ఈ వక్ఫ్ సవరణ చట్టాన్ని బేషరతుగా ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ ఆస్తులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడమే లక్ష్యంగా కేంద్రంలో బిజెపి పాలన సాగుతోందని అన్నారు. ఈ శాంతియుత ర్యాలీలో ప్రజా సంఘాల నాయకులు దగ్గుపాటి సోమయ్య, డీకేఎం రఫీ, అందే నాసరయ్య, షేక్ ఖాసిం, పాస్టర్ ఆండ్రోస్, చింతగుంట్ల బాబు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. మార్కాపురం డిఎస్‌పి డాక్టర్ యు నాగరాజు ఆధ్వర్యంలో మార్కాపురం సిఐ పి సుబ్బారావు, మార్కాపురం పట్టణ, గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐలు ఎం సైదుబాబు, అంకమ్మరావు, రాజు మోహన్‌రావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

పోలీస్‌స్టేషన్‌కు సిసి కెమెరాలు అందజేత

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మన్నం సుబ్బారావు, తాళ్లూరి శేషారావు, సిరిగిరి కిరణ్ శుక్రవారం రాత్రి రూ.50 వేల విలువైన సీసీ కెమెరాలను, కేబుల్ వైరు, విసిఆర్ సెట్‌ను స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ అజయ్‌బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ అజయ్‌బాబు మాట్లాడుతూ రుద్రవరానికి చెందిన టిడిపి నాయకులను ఆదర్శంగా తీసుకొని మండలంలోని ప్రతి గ్రామంలో నాయకులు సీసీ కెమెరాలను అందజేస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని అన్నారు.



సిసి కెమెరాలు అందజేస్తున్న టిడిపి నాయకులు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం

తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి సహకారంతో మార్కాపురం పట్టణంలోని కంభం సెంటరులో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి నాయకులు పఠాన్ గులాబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడ చూసినా.. బర్లీ పొగాకు నిల్వలే..

(మొదటిపేజీ తరువాయి)

ఆపేశాయని చెప్పారు. బాపట్ల జిల్లాలో ఈ సంవత్సరం సుమారు 80 వేల ఎకరాల్లో నల్లబర్లీ పొగాకును రైతులు సాగుచేశారని, గత సంవత్సరం క్వింటా 15 వేల నుండి 18 వేల రూపాయలు పలికిన ఈ పొగాకును ఈ సంవత్సరం కొనడం లేదని అన్నారు. ఈ విషయంలో అధికారులు తెలివిగా తప్పించుకుంటున్నారని, పొగాకు సాగు చేయమని చెప్పిన కంపెనీలు కంటికి కనబడటం లేదని పేర్కొన్నారు. మామూలుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని పెసలు ఇన్ని క్వింటాలు కావాలి, కందులు ఇన్ని క్వింటాళ్లు కావాలి, మిర్చి ఇన్ని క్వింటాళ్లు.. పొగాకు ఇంత కావాలని అడుగుతుందని, కానీ కొత్త చట్టం పెట్టిన తర్వాత ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇంతవరకు ఇది కావాలని ఏదీ అడగలేదని అన్నారు. అందువలన దీనికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి మద్దతిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు కూడా బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ పాటికే రెండుసార్లు మంత్రులను, అధికారులను కలిశామన్నారు. రెండు నెలల నుండి ఇదే పని మీద తిరుగుతున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో రైతులు ఆందోళన చేస్తున్నారని, మళ్లీ రెండు రోజుల్లో మంత్రులను కలవబోతున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని పొగాకు కొనుగోలు చేయాలని కోరారు. లోకల్ ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజాప్రతినిధులు, కూడా ఈ విషయంలో చొరవ తీసుకొని పొగాకును కొనుగోలు చేయించేలా చొరవ చూపాలని, లేకపోతే వాళ్లదే బాధ్యత అవుతుందని అన్నారు. ప్రభుత్వం బాధ్యత తీసుకుపోతే రైతులే తిరగబడతారని, వచ్చే సంవత్సరం వ్యవసాయం మొత్తం గందరగోళానికి గురవుతుందని అన్నారు. పొగాకును కొనుగోలు చేయించకుంటే రైతుసంఘం ఆధ్వర్యంలో ఆందోళన ఉధతం చేస్తామని చెప్పారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ బర్లీ పొగాకును జనవరి నుంచే కొనుగోలు చేయాల్సినటువంటి కంపెనీలు దళారులతో కుమ్మక్కై ఏప్రిల్ దాటిపోతున్నా ఇంతవరకూ కొనుగోలు చేయకపోవడం అన్యాయమన్నారు. గతంలో కౌలు కొంత తక్కువగా ఉండేదని, కంపెనీల మాటలు విని ఆశపడిన కౌలు రైతులు కౌలు రేట్లు కూడా పెంచుకొని ఎక్కువ విస్తీర్ణంలో నల్లబర్లీ సాగు చేశారని అన్నారు. ఎక్కువ పెట్టుబడులు పెట్టి సాగుచేసిన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అత్యవసరంగా ప్రభుత్వం నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షుడు తలపనేని రామారావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాయిని వినోద్ బాబు, నాయకులు గుడిపాటి మల్లారెడ్డి, ఆచారి పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ విజయలక్ష్మి ట్రేడింగ్ కంపెనీ, మేనేజింగ్ భాగస్వామి: శ్రీ భీమవరపు సుబ్బారావు, సర్వే.నెం.46/1ఏ1, పోతవరం గ్రామం-534176, చిలకలూరిపేట మండలం, గుంటూరు జిల్లా. **2. మెస్సర్స్ శ్రీ ధనలక్ష్మి గ్రానైట్స్,** మేనేజింగ్ పార్టనర్: శ్రీమతి భీమవరపు ధనలక్ష్మి, సర్వే.నెం. 46/1ఏ1, పోతవరం గ్రామం-534176, చిలకలూరిపేట మండలం, గుంటూరు జిల్లా. **3. శ్రీ భీమవరపు సుబ్బారావు,** హెచ్.నెం. 2-404, సాంబశివ నగర్, చిలకలూరిపేట-522616, గుంటూరు జిల్లా. **4. మిస్ భీమవరపు సుమతి,** తండ్రి: శ్రీ భీమవరపు సుబ్బా రావు, హెచ్.నెం. 2-404, సాంబశివ నగర్, చిలకలూరిపేట-522616, గుంటూరు జిల్లా. **(ఋణగ్రహీతలు). 1. శ్రీమతి భీమవరపు ధనలక్ష్మి,** భర్త: శ్రీ భీమవరపు సుబ్బారావు, హెచ్.నెం.2-404, సాంబశివ నగర్, చిలకలూరిపేట-522616, గుంటూరు జిల్లా. **2. శ్రీమతి భీమవరపు వెంకాయమ్మ,** భర్త: శ్రీ సాంబయ్య, డి.నెం. 5-47, అరికట్టవారిపాలెం, జనకవరం, పంగులూరు-523261, ప్రకాశం జిల్లా, **(హామీదారులు).**

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ విజయలక్ష్మి ట్రేడింగ్ కంపెనీ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.07-05-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.19-02-2025** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07-05-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

ఆస్తి-1: ఐటమ్.నెం.1: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, గణపవరం గ్రామం, సర్వే.నెం.543/ఏ లో ఎకరా 0.61 సెంట్ల వ్యవసాయేతర భూమి శ్రీ భీమవరపు సుబ్బారావు, తండ్రి: శ్రీ సాంబయ్య (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.4191/2014, తేది:28-07-2014) గారికి చెందినది. హద్దులు: **తూర్పు:** డొంక, **దక్షిణం:** శ్రీమతి గాలి నిర్మల గారికి చెందిన ఆస్తి, **పడమర:** 2వ ఐటమ్ భూమి, **ఉత్తరం:** తులం అచ్చయ్య గారికి చెందిన ఆస్తి మరియు ఇతరుల భూమి. **ఐటమ్.నెం.2:** నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, గణపవరం గ్రామం, సర్వే.నెం.543/ఏ లో ఎకరా 0.74 సెంట్ల వ్యవసాయేతర భూమి శ్రీ భీమవరపు సుబ్బారావు, తండ్రి: శ్రీ సాంబయ్య (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.4191/2014, తేది:28-07-2014) గారికి చెందినది. హద్దులు: **తూర్పు:** తులం సత్యనారాయణ గారి భూమి, **దక్షిణం:** శ్రీమతి గాలి నిర్మల గారికి చెందిన ఆస్తి, **పడమర:** ధనలక్ష్మి కంపెనీ భూమి, **ఉత్తరం:** అనిశెట్టి సుబ్బారావు గారి ఆస్తి మరియు ఇతరుల భూమి, **మళ్ళీ తూర్పు:** తులం అచ్చయ్య గారి భూమి.

ఆస్తి-2: చిలకలూరిపేట మండలం, పోతవరం గ్రామం, సర్వే.నెం.46/1ఏ1లో ఎకరా 1.00 సెంట్ల ఫ్యాక్టరీ భూమిలో ఫ్యాక్టరీ షెడ్, గోడౌన్. మెస్సర్స్ శ్రీ ధనలక్ష్మి గ్రానైట్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీమతి భీమవరపు ధనలక్ష్మి (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 7049/2014, తేది. 10/11/2014)గారికి చెందినది హద్దులు: **తూర్పు:** చంద్ర ఆదినారాయణ గారి భూమి, **దక్షిణం:** మాలెంపాటి ఆదినారాయణ గారి భూమి, **పడమర:** పొలిమేర రోడ్డు, **ఉత్తరం:** మెస్సర్స్ విజయలక్ష్మి ట్రేడింగ్ కంపెనీ ఆస్తి.

ఆస్తి-3: చిలకలూరిపేట మండలం, పోతవరం గ్రామం, సర్వే.నెం. 46/1ఏ1లో ఎకరా 2.09 సెంట్ల ఫ్యాక్టరి భూమిలో ఫ్యాక్టరీ షెడ్, గోడౌన్. మెస్సర్స్ విజయలక్ష్మి ట్రేడింగ్ కంపెనీ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ భీమవరపు సుబ్బారావు (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.7050/2014, తేది. 10/11/2014)గారికి చెందినది. హద్దులు: **తూర్పు:** చంద్ర ఆదినారాయణ గారి భూమి, **దక్షిణం:** మెస్సర్స్ శ్రీ ధనలక్ష్మి గ్రానైట్స్ ఆస్తి, **పడమర:** పొలిమేర రోడ్డు, **ఉత్తరం:** చంద్ర రామకోటయ్య మరియు జె.రామలింగయ్య గార్ల ఆస్తి.

తేది: 15-04-2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో
O.S.No.100/2021

గడ్డం శివారెడ్డి ... వాది
Vs
తూమాటి శోభన్‌బాబు ... ప్రతివాది

To, ప్రతివాది: తూమాటి శోభన్‌బాబు
45 Years, S/o. సుబ్బరాయుడు,
హిందు, వ్యాపారం **R/o D.No.** 59-7-46,
సంతపేట, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.

అను మీకు పై దావాలో పరిహారం రాబట్టు విమిత్తం వాది మీ పైన దావా దాఖలు చేసియున్నారు. పై కోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసులును పంపించియున్నను మీకు జారీ కానందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం **తేది.29-04-2025న** ఉదయం గం. **10-30 ని.లకు** మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హజర్రై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా: 29.04.2025

ఇట్లు :గువ్వల శ్రీనివాసులరెడ్డి,
వాది తరపు అడ్వకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా
సెల్: 9346917985

స్థలం:దరిశి
తేది:18-04-2025

మహారాజశ్రీ
మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 488/2022

గొట్టం లక్ష్మీకాంతారెడ్డి ..... వాది
వర్సెస్
కొప్పర్తి కాటంరాజు .... ప్రతివాది

టు,
కొప్పర్తి కాటంరాజు,
తండ్రి: వెంకటనారాయణరాజు
నివాసం: బట్టువారిపల్లి గ్రామం,
యర్రగొండపాలెం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాను వాది ప్రతివాదిపై ప్రామిసరీ నోటు బాకీ రాబట్టు నిమిత్తం కోర్టులో దావా వేయగా, మీకు కోర్టు వారు పంపిన నోటీసు ముట్టని కారణంగా, పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు తేదీ: 21-04-2025న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా లేదా వకీలు ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 21-04-2025
మార్కాపురం

తోడేటి వెలుగొండయ్య,
అడ్వకేట్, మార్కాపురం.

In the Court of the Pri. District Judge, Ongole.
I.A.No.1669/2024
in
A.S.No. /2024.

కోటి వీరమ్మ ......పిటీషనర్/ అప్పిలెంట్
వర్సెస్
ముసునూరి పద్మావతి & వగైరాలు....రెస్పాండెంట్స్

కోటి వీరమ్మ O.S.No.16/2013 దావాలో పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు జారీ చేసిన ప్రిలిమినరీ డిక్రి మీద ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి, ఒంగోలు వారి కోర్టులో అప్పీలు మరియు కండోన్ డిలే పిటీషన్ (I.A.No.1669/2024 in A.S.No./ 2024) దాఖలు చేసి ఉన్నారు దానికి సంబంధించి పలుమార్లు చిలుమూరి శంఖారాం, చిలుమూరి కళ్యాణ లింగం & చిలుమూరిలలితా కుమార్ లకు నోటీసులు పంపినప్పటికీ ఉద్దేశపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచుండగా పై కోర్టు వారు ఈ ముగ్గురు రెస్పాండెంట్స్ కి నోటీసు నిమిత్తం తేదీ:29-04-2025న వాయిదా వేసి ఉన్నారు. ఆ రోజు ఉదయం గ.10:30లకు స్వయంగా గాని లేదా లాయర్ ద్వారా గాని హాజరు కావలెను అట్లు కానిచో మీపై పరోక్షంగా తీర్మానం చేయుట జరుగుతుందని తెలియజేయడమైనది.

ఇట్లు
NARAYANA GOPAVARAPU,
ADVOCATE FOR PETITIONER/APPELLANT.
Ongole,
Mob : 9676942817

తక్కెళ్ళపాడు రైతు భరోసా కేంద్రంలో..

అందని ప్రభుత్వ సేవలు

సక్రమంగా జరగని ఈ-క్రాప్ నమోదు

కొనుగోలు కేంద్రంలో కందులు అమ్ముకోలేని పరిస్థితి

నిర్లక్ష్య ధోరణిలో వ్యవసాయ శాఖ అధికారులు

ప్రజాశక్తి-కనిగిరి

దేశానికి వెన్నుముక రైతులు.. గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు.. రైతు బాగుంటే దేశం బాగుంటుంది.. అటువంటి రైతుల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేస్తుండగా క్షేత్రస్థాయిలో ఆ శాఖల అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రైతులకు అవస్థలు తప్పడం లేదు.

మూడు సంవత్సరాలుగా అరకొర సేవలు:

కనిగిరి మండలం తక్కెళ్ళపాడు రైతు భరోసా కేంద్రంలో సేవలు అరకొరగా అందుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కేంద్రానికి నియమితులయ్యే వ్యవసాయ శాఖ సిబ్బంది సక్రమంగా విధులను నిర్వహించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతు భరోసా కేంద్రం రైతులకు సేవలు అందించలేని స్థితిలో ఉండడం దురదృష్టకరం.

సక్రమంగా జరగని ఈ-క్రాప్ నమోదు

తక్కెళ్ళపాడు రైతు భరోసా కేంద్రం పరిధిలో ఈక్రాప్ నమోదు సక్రమంగా జరగకపోవడంతో రైతులకు ప్రభుత్వం నుంచి లభించే ప్రయోజనం అందుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ఈ కేంద్రం లో పనిచేసే సిబ్బంది మూడు నెలల క్రితం సెలవులోకి వెళ్లగా ఇంతవరకు అక్కడ ఎవరిని నియమించకపోవడంతో సేవలు అందుకోలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



తక్కెళ్ళపాడు రైతు భరోసా కేంద్రం

మద్దతు ధరకు కందులు అమ్ముకోలేని స్థితిలో రైతులు:

కనిగిరి మండలం లింగారెడ్డిపల్లిలో సొసైటీ ద్వారా రైతుల నుంచి మద్దతు ధరకు కందులు కొనుగోలు చేసేలా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కంచర్ల వారి పల్లి రైతు భరోసా కేంద్రం తెరిచే పరిస్థితి లేకపోవడంతో రైతులు పండించిన కందులను మద్దతు ధరకు అమ్ముకోలేని స్థితిలో రైతులు ఉన్నారు. ఇళ్లలోనే కొంతమంది ఉంచుకోగా మరి కొంత మంది బయట మార్కెట్లో తక్కువ ధరకు విక్రయించుకొని నష్టపోతున్నారు. ఈ పంచాయతీలో 500 ఎకరాల వరకు కంది పంట సాగు చేశారు. అయితే రైతులు తమ వద్ద ఉన్న కందులను మద్దతు ధరకు విక్రయించుకోలేని పరిస్థితి నెలకొని ఉండటంతో ఆందోళన చెందుతున్నారు.

పట్టించుకోని అధికారులు, పాలకులు

తక్కెళ్ళపాడు రైతు భరోసా కేంద్రం పరిస్థితిని రైతులు సంబంధిత శాఖ అధికారులు, పాలకుల దృష్టికి తీసుకు వెళ్లినా రైతు భరోసా కేంద్రంలో సేవలు అందించేలా చొరవ చూపకపోవడం తో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా రైతు భరోసా కేంద్రంలో రైతులకు సేవలు అందేలా వారి వద్ద ఉన్న కందులు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకునేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ క్రాప్ నమోదు కాలేదు
- ఇల్లూరి గోపాల్, తక్కెళ్ళపాడు



రైతు భరోసా కేంద్రంలో రైతులకు సేవలు అందడం లేదు. 30 క్వింటాళ్ల కందులు ఇంట్లోనే ఉన్నాయి. ఈ క్రాప్ కూడా సంబంధిత శాఖ వారు చేయలే దు. దీంతో కందులు అమ్ముకోలేని పరిస్థితి నెలకొని ఉంది.

15 క్వింటాళ్ల కందులు ఇంట్లోనే ఉన్నాయి
- కూరాకు తిరుపతిరెడ్డి, తక్కెళ్లపాడు



లింగారెడ్డి పల్లిలో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినప్పటికీ తక్కెళ్ళపాడు రైతు భరోసా కేంద్రంలో సిబ్బంది సేవలు అందించే పరిస్థితి లేకపోవడంతో పండిన కందులు అమ్ముకోలేని పరిస్థితి నెలకొని ఉంది. ఇంట్లోనే 15 క్వింటాళ్ల కందులు ఉన్నాయి.

నష్టానికి బయట కందులు అమ్ముకోవాల్సి వస్తుంది
- పిచ్చాల శ్రీనివాసరెడ్డి, తక్కెళ్లపాడు



తక్కెళ్ళపాడు రైతు భరోసా కేంద్రంలో మూడు సంవత్సరాలుగా రైతులకు సేవలు సక్రమంగా అందడం లేదు. ఈ క్రాప్ కూడా చేసే పరిస్థితి లేదు. 80 క్వింటాలను తక్కువ ధరకు బయట అమ్ముకున్నాను. 15 క్వింటాళ్లు ఇంటిలో ఉన్నాయి. ప్రభుత్వం క్వింటాలుకు రూ.7,500 ఇస్తుండగా బయట మార్కెట్లో రూ.6,500కే అమ్ముకోవాల్సి వచ్చింది. దీంతో క్వింటాకు వెయ్యి రూపాయలు నష్టపోవాల్సి వచ్చింది. ఈ కేంద్రంలోని పరిస్థితిని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.

నేర నియంత్రణ లక్ష్యంగా తనిఖీలు

జిల్లా ఎస్పీ తుషార్ డూడి

సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 136 వాహనాలు సీజ్

14 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అక్రమ రవాణా, నేర నియంత్రణ లక్ష్యంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం రాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు చెయ్యడం జరిగింది. చీరాల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్, బస్టాండ్ సెంటర్, పేరాల గేటు వద్ద, ఈపురుపాలెంలో, బాపట్ల పట్టణంలోని చీలు రోడ్లో జరిగిన వాహన తనిఖీలలో ఎస్పీ స్వయంగా పాల్గొని వాహన తనిఖీలు నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పీలు, ఏఆర్ డి.ఎస్.పి, ట్రైనీ డిఎస్పీలతో కలిసి జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలను ఎంచుకొని జిల్లాలోని 31 ప్రదేశాలలో 3,799 వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. వీటిలో సరైన ధ్రువపత్రాలు లేని 136 అనుమానిత వాహనాలను సీజ్ చేశారు. 268 వాహనాలకు చలానాలు విధించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 14 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. వారిని సంబంధిత కోర్టులో హాజరుపరచనున్నారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్పీ

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు అడ్డుకట్ట వెయ్యడానికి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు ప్రవేశించకుండా నిరోధించటానికి, నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవడానికి ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి, అక్రమ రవాణాను కట్టడి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ప్రజలు రోడ్డు భద్రత నియమాలను, వాహన చట్టాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనదారులు సంబంధిత ధ్రువపత్రాలను కలిగి ఉండాలన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కట్టడికి ఇటువంటి ఆకస్మిక తనిఖీలు చేస్తూ ఉంటామని తెలిపారు. జిల్లాలో నేరాలను నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు జిల్లా ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు.

ఆర్థిక సంఘం నిధులు ఇచ్చి ఆదుకోండి

16వ ఆర్థిక సంఘం చైర్మన్‌కు ఒంగోలు మేయర్ గంగాడ సుజాత వినతి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగర అభివద్ధికి 16వ ఆర్థిక సంఘం నిధులు ఇచ్చి ఆదుకోవాలని నగర మేయర్ గంగాడ సుజాత 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డాక్టర్ అరవింద పనగారియా కి వినతి పత్రం అందజేశారు. 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అధ్యక్షతన ఈనెల 17వ తేదీన తిరుపతిలో ఆర్థిక సంఘం నిధులపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఒంగోలు నగర్ మేయర్ పాల్గొన్నారు. ఒంగోలు నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితులు సక్రమంగా లేవని, కనీసం మౌలిక వసతులు కల్పించలేని పరిస్థితుల్లో ఉన్నామని మేయర్ ఆర్థిక సంఘం చైర్మన్ దష్టికి తీసుకెళ్లారు. ఒంగోలు నగరాన్ని ప్రత్యేక దష్టితో చూసి, నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పన కోసం 16వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఎక్కువ నిధులు కేటాయించాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న మేయర్

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-పొదిలి

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాటూరి వారిపాలెం గ్రామానికి చెందిన గంధం ప్రసాద్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని స్థానిక కంబాలపాడు బెల్లంకొండ విద్యాసంస్థల డైరెక్టర్ బెల్లంకొండ విజయలక్ష్మి శుక్రవారం ప్రసాద్ భార్య నాగ పావనిని కలిసి కుటుంబాన్ని ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. వారి ఇద్దరి పిల్లల పేరు మీద పోస్ట్ ఆఫీస్‌లో రూ.10 వేలు నగదును ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ప్రసాద్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం



ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన కుటుంబం

ఒంటిపై కిరోసిన్ పోసుకొని..
ఆత్మహత్యకు యత్నించిన మహిళ

స్థలం ఖాళీ చేయమని అడిగితే దాడులు చేస్తున్నారు..

పోలీసులూ స్పందించడం లేదు.. బాధితుల ఆవేదన

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో బలవంతుడిదే రాజ్యమన్నట్లుగా ఉంది.. అద్దె ఇవ్వకపోగా ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారని స్టేషన్‌ను వెళితే సరైన స్పందన లేదు.. గత్యంతరం లేక కుటుంబం అంతా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు బాధితులు బొందిలి నాగమణిబాయి, అంజలీబాయి, నారాయణసింగ్ వాపోయారు. అందులో భాగంగానే శుక్రవారం మార్కాపురంలోని కోర్టు సెంటరులో నాగమణిబాయి పెట్రోల్ పోసుకుంది. ఆమెతో పాటు అంజలీబాయి, నారాయణసింగ్ ఉన్నారు. గమనించిన స్థానికులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మార్కాపురం పట్టణంలోని గొర్లగడ్డ ప్రాంతంలో 0.66 చ.గ. స్థలం బొందిలి నారాయణసింగ్ కుటుంబీలకు చెందినది. ఖాళీ స్థలాన్ని పశువుల కోసం అదే ప్రాంతానికి చెందిన ఆకుల రమాదేవికి అద్దెకు ఇచ్చారు. నాలుగేళ్లుగా అద్దె ఇవ్వడం లేదు. ఆ స్థలాన్ని ఖాళీ చేయాలని స్థల యజమానులు బొందిలి కుటుంబీకులు ఒత్తిడి చేశారు. అద్దెకు ఉంటున్న ఆకుల రమాదేవి కుటుంబీకులు వెంకటేశ్వర్లు, మణికంఠ, సుబ్బులు తదితరులు దాడికి పాల్పడినట్లు చెప్పారు. పలుమార్లు ఇదే విధంగా దాడులు జరిగాయన్నారు. ఆ స్థలాన్ని ఖాళీ చేయబోమని, అద్దె ఇవ్వమని, ఆ స్థలం తమదేనని అడ్డం తిరిగారన్నారు. తాజాగా ఇంటికి వచ్చి కొట్టి వెళ్లారని, స్థలం జోలికి వస్తే చంపుతామని బెదిరిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో పోలీసులను ఈపాటికే పలుమార్లు ఆశ్రయించామన్నారు. పట్టణ పోలీసులు కూడా దాడి చేసే వారికి అండగా ఉన్నట్లు ఆరోపించారు. పోలీసుల ద్వారా న్యాయం జరగడం లేదని, ఎదుటి వారి నుంచి తప్పించుకోలేమని, ఎలాగైనా చనిపోవాలని ఆత్మహత్యాయత్నం చేశామని వాపోయారు.

కార్ డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు కార్ డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు గ్రామీణాభివృద్ధి, స్వయం ఉపాధి శిక్షణా కేంద్రం(రూడ్‌సెట్) డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మే 19 నుంచి జూన్ 17వ తేదీ వరకు శిక్షణ ఉంటుందని, 19 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉన్నవారు అర్హులన్నారు. శిక్షణ కార్యక్రమంలో అభ్యర్థులకు భోజనం, వసతి కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 8309915577, టోల్ ఫ్రీ నెంబర్ 18003098039 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

నేడు ఈ-వేస్ట్ చెక్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రతినెలా 3వ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగే స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఒంగోలు నగరంలో ఈ వేస్ట్ చెక్ థీమ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటలకు పివిఆర్ బాలుర పాఠశాల నుంచి కొత్త మార్కెట్ వద్ద ఉన్న ఈ వేస్ట్ సెంటర్ వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. తర్వాత అక్కడ ఈ వేస్ట్ సెంటర్‌ను ప్రముఖులు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం ఊరచెరువులోని ముస్లిం షాదీఖానాలో ఈ వేస్ట్ చెక్ థీమ్ గురించి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ (మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్) సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ తమీమ్‌అన్సారియా, మేయర్ గంగాడ సుజాత, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, విజయ్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ

• చట్టం రద్దు చేసే వరకు దేశవ్యాప్త పోరాటం • సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య సంఘీభావం



ఇంకొల్లు సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య



రేపల్లెలో ప్రజాశక్తి సంచిక పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ఇంకొల్లు

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు నిరసనగా ముస్లింలు శుక్రవారం ర్యాలి, బహిరంగ సభ నిర్వహించారు. ముస్లింల హక్కులు హరించేందుకు బిల్లు తీసుకొచ్చారని ముస్లిం హౌసింబోర్డ్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా చిష్టి అన్నారు. సభకు జబియా మసీద్ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్ అధ్యక్షత వహించారు. సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టం వెనక్కు తీసుకునే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను అనుమతించడం ఏమిటని అన్నారు. హిందూ ఆలయాల్లో హిందూ యేతరులను కమిటీల్లో వేస్తారాని ప్రశ్నించారు. ఈ విషయంపై ప్రభుత్వం వద్ద సమాధానం లేదని అన్నారు. ఈ చట్టం ద్వారా ముస్లిం హక్కులు హరించటమే ప్రధాన అజెండాగా కనిపిస్తుందని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ విధానాలు అమలు చేస్తూ భావోద్వేగాలు రెచ్చగొట్టే విధంగా వక్స్ బోర్డ్ సవర్ణ చట్టాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. దేశంలో మతచిచ్చు రేపేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. ప్రస్తుతం ముస్లింల వంతని, తర్వాత క్రిస్టియన్లపై ఇలాంటి చట్టాలు రాబోతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అధికార కూటమి ప్రభుత్వం, ప్రతిపక్ష వైసీపీ కూడా అందుకు కొమ్ము కాస్తున్నాయని ఆరోపించారు. ముస్లిం హక్కులను హరించే ఈ చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాడికల్ హ్యూమనిస్ట్ నాయకులు షేక్ బాబు మాట్లాడుతూ బిజెపిలో స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన వాళ్లు ఒక్కరు కూడా లేదని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కందిమల్ల రామ కోటేశ్వరరావు, ముస్లిం నాయకులు ఇమాం, షేక్ ఆయేషా బుడే, మత పెద్దలు, ముస్లిం యువత, మహిళలు పాల్గొన్నారు.

వేటపాలెం : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఈనెల 21న నిరసన ర్యాలీ చేపడుతున్నట్లు ముస్లిం పెద్దలు తెలిపారు. స్థానిక చిన్న బజారులోని ముబారక్ మసీదు నందు శుక్రవారం నమాజ్ అనంతరం మాట్లాడారు. అల్లా పేరుతో ముస్లిం పూర్వీకులు దానం చేసిన వక్ఫ్ భూమిని అన్యాక్రాంతం చేసేందుకే చట్టంలో సవరణలు చేశారని ఆరోపించారు. ముస్లింలు కాని వారిని వక్ఫ్ బోర్డులో సభ్యులుగా చేర్చడం, 12ఏళ్లకుపైగా కబ్జా చేసిన వక్ఫ్ భూమిని అతనికే దక్కేలా చట్టంలో సవరణ చేయడం, వక్ఫ్ భూములను పరిశీలించే అధికారం న్యాయస్థానం నుండి కలెక్టర్ చేతికి మార్చడం వంటి సవరణలు కుట్రపూరితంగా ఉన్నాయని ఆరోపించారు. ముస్లిం సమాజాన్ని దెబ్బతీసేందుకే చేశారని అన్నారు. ఈ బిల్లును రద్దు చేసేవరకు తమ పోరాటం చేస్తామని అన్నారు. రాజ్యాంగం అన్ని మతాలకు సొంత సంస్థలను నిర్మించుకునే హక్కు ఇచ్చిందని, ఇతరుల బోర్డుల్లో ముస్లింలను చేర్చుతారా అని ప్రశ్నించారు. దేశాయిపేట పంచాయితీ రామానగర్ మసీదు నుండి తహశీల్దారు కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కొత్తపేటతో సహా అన్ని పంచాయతీల నుండి ముస్లిం సోదరులు హాజరై ర్యాలీ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ హనీఫ్, 15వ వార్డు సభ్యులు మబూజాని, మైనారిటీ సోదరులు నూర్ అహ్మద్, హుమాయున్ భాష, జిలాని పాల్గొన్నారు.

రేపల్లె : లౌకిక విలువలు, మైనారిటీ హక్కులు హరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సిపిఎం నాయకులు కరపత్రాలు పంపిణీ చేసి నిరసన తెలిపారు. వక్ఫ్ చట్టం సవరణలు వల్ల జరిగే నష్టాన్ని ప్రజాస్వామ్య వాదులందరూ అర్థం చేసుకోవాలని అన్నారు. పట్టణంలో వివిధ మసీదుల వద్ద కరపత్రాలు, వక్ఫ్ ప్రత్యేక సంచిక పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మతోన్మాద ఎజెండా అమలు చేస్తుందని అన్నారు. ముస్లింల ఆస్తులు కబ్జా చేయడానికే చట్ట సవరణ చేశారని ఆరోపించారు. లౌకిక పార్టీలుగా చెప్పుకునే టిడిపి, జనసేనతో సహా మరికొన్ని పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాలకై బలపరచడంతో ఈ బిల్లు ఆమోదం పొందిందని అన్నారు. సిపిఎం, ప్రతిపక్షాలు ఈ బిల్లును పార్లమెంటులో గట్టిగా ఎదుర్కొన్నాయని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు కెవి లక్ష్మణరావు, కె అశీర్వాధం, కె రమేష్, ముస్లిం పెద్దలు మజీద్, ఆరిపుల్ల ఖాన్, సిరాజ్, ఫరీద్, అయూబ్ ఖాన్ పాల్గొన్నారు.



వేటపాలెం మసీదు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లిం పెద్దలు



ఇంకొల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్

ప్రజాశక్తి - పంగులూరు

ప్రజా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్ అన్నారు. మండలంలోని బైట మంజులూరులో జరిగిన సిఐటియు గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక వర్గం అంతా ఐక్యంగా పోరాటం చేస్తే ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుందని అన్నారు. గ్రామ స్థాయిలో కార్మికులకు అనేక సమస్యలు ఎదురవుతూ ఉంటాయని, వాటిని పరిష్కరించేందుకు ఐక్యంగా ఉండాలని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడుతూ మండలంలో సిఐటియును బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం సిఐటియు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా సంధిపోగు మహేష్, దేనువకొండ ఆదిశేషంరాజు, సభ్యులుగా శిరోమణి, పి శ్రీదేవి, సిహెచ్ కోటంరాజు, ఎస్ కృష్ణంరాజు, జె అంజంరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు పూసపాటి సుబ్బరాజు, లక్ష్మణ్‌రాజు, రామచంద్రరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు మజుందార్

పుట్టినరోజు వేడుకల్లో ఎంఎల్ఎ ఆనందబాబు

ప్రజాశక్తి - కొల్లూరు

తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా వేడుకల్లో శాసన సభ్యులు నక్క ఆనందబాబు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పారిశుద్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. తదనంతరం కనగాల మధుసూదన్ ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉన్నత పదవుల్లోకి రావాలని కోరారు. బస్టాండ్ సెంటర్లో చలివేంద్రాన్ని ప్రారంభించారు.



కేకు కట్ చేస్తున్న ఎంఎల్ఎ నక్క ఆనందబాబు



ఇంటా, బయట పొగాకు నిల్వ ఉంచిన బిల్లా ఇసాకు

పొగాకు మధ్యే జీవనం

ప్రజాశక్తి - పర్చూరు

పొగాకు మద్యే జీవనం. మండలంలోని అడుమల్లి ఎస్సి కాలనీకి చెందిన దళిత రైతు బిల్లా ఇసాకు నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని నల్లబర్లీ పొగాకు సాగు చేశాడు. నాలుగు ఎకరాలకు ఇప్పటి వరకు సుమారు రూ.4లక్షలకుపైగా పెట్టుబడి పెటారు. పంట మొత్తం ఇంటికి తరలించి తాళ్లపై ఆరబెట్టుకున్నాడు. తనకున్న పూరింటి చుట్టూ, ఇంటిలోనూ ఆకు నిల్వ చేసుకున్నాడు. కొనుగోలు చేసేవాళ్ల లేకపోవడం, ఎక్కడ పెట్టుకోవాలో దిక్కు తెలియడంలేదు. అమ్మాలంటే కొనేవాళ్ల లేరని, వర్షం వస్తే తడిసిపోయింది. ఆరబెట్టుకునేందుకు ఇంటిలోకి బయటికి మోసుకోవడమే గగనమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న ఇంటిలో ఆకు నిల్వ ఉంచుకోవడం తో వర్షానికి తేళ్ల, విషపురుగులు వస్తున్నాయని, ఆకు మద్యనే జీవనం సాగించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి మద్దతు ధరకు పొగాకు కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు. మిర్చి వేయాలంటే పెట్టుబడి భరించలేక పొగాకు సాగు చేసినట్లు తెలిపారు. శనగ సాగు చేయాలంటే తెగుళ్ల బెడద తట్టుకోలేక తప్పని స్థితిలో పొగాకు సాగు చేసి అమ్ముడు పోక, నిల్వ చేసుకునే సౌకర్యం లేక, వర్షాలకు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.



ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య

క్రీస్తు బోధనలు అనుసరణీయం

ప్రజాశక్తి - చీరాల

తోటివారిని ప్రేమించమనే యేసు క్రీస్తు బోధనలు అనుసరణీయమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా జెజెపేట లూథరన్ చర్చి, విజిలిపేట నూతన చర్చిలో ఏర్పాటు చేసిన ప్రార్థనలో ఆయన మాట్లాడారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్లకరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం యేసు క్రీస్తు సందేశమని అన్నారు. అలాంటి మార్గంలో అందరూ పయనించాలని అన్నారు. ఆయన వెంట ఎఎంసి చైర్మన్ కొతరపు జనార్ధనరావు, కౌన్సిలర్లు సల్లూరి సత్యానందం, ఉల్లిపాయల సుబ్బయ్య పాల్గొన్నారు.



రథాన్ని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ నరేంద్రవర్మ

రథ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలోని ప్రసిద్ధ భావనారాయణ స్వామి నూతన రథం నిర్మాణ పనులను శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ శుక్రవారం పరిశీలించారు. 400 ఏళ్ల చరిత్ర గల పాత రథం స్థానంలో నూతనంగా రూ.1.50కోట్లతో నిర్మిస్తున్న రథం చివరి ఘట్టం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలలో జరిగే భావనారాయణ స్వామి రథోత్సవానికి రథాన్ని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, రథ నిర్మాణ సిల్పులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమానికి బీరువా అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

వృద్ధాశ్రమానికి బీరువా బహూకరణ

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక ఆశ్రయ వృద్ధాశ్రమానికి రోటరీ క్లబ్ తరపున బీరువాను శుక్రవారం బహుకరించారు. రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ మేనల్లుడు కొమ్మాలపాటి మనోజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా రూ.15వేల విలువైన బీరువా బహుకరించారు. ఆశ్రమంలోని 30మంది వృద్ధులకు అన్న దానం చేశారు. ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు రోటరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, దూళిపల్లి సత్యనారాయణ, పంబి సదానందరెడ్డి, కోటా శ్రీనివాసరావు, కొల్లా సుబ్బా రావు, కారుమూడి సుబ్బారెడ్డి, నాగబైరు శ్రీనివాసరావు, కోడూరి సుబ్రహ్మణ్యాచారి, భవనం రాజగోపాలరెడ్డి, దొప్పలపూడి శేషుబాబు, భవనం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

శాఖాహార ర్యాలీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మహా కరుణ శాఖాహార ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ ఉద్యమ జిల్లా అధ్యక్షులు గొల్లపూడి రామారావు శుక్రవారం తెలిపారు. స్థానిక శ్రీ రాధాకృష్ణ పిరమిడ్ ధ్యాన శక్తి కేంద్రం 3వ వార్షికోత్సవం సందర్భంగా ర్యాలీలో శాఖాహారులు పాల్గొనాలని కోరారు.

పడకేసిన పారిశుధ్యం

- రోడ్డు మార్జిన్‌లో పేడ దిబ్బలు
- వీధుల్లో పేరుకు పోయిన చెత్తా చెదారం
- పూడికతో నిండిన సైడ్ కాలువలు
- దావగూడూరు గ్రామస్తుల ఇక్కట్లు ఇవీ..


రోడ్డు మార్జిన్‌లో వేసిన పెడదిబ్బ


రోడ్డు మార్జిన్‌లో పేరుకు పోయిన చెత్త

ప్రజాశక్తి- టంగుటూరు

జరుగుమల్లి మండలం దావగూడూరు పారిశుధ్యం పడకేసింది. మురుగునీరు పోయే మార్గం లేదు. కాలువలు ప్లాస్టిక్ సంచులతో నిండిపోయాయి. రోడ్డు మార్జిన్లలో చెత్తా చెదారం పేరుకుపోయింది. దీంతో రాకపోకలు


చెత్తా చెదారంతో నిండిన సైడ్ కాలువ

సాగించేందుకు ప్రజలు ముక్కులు మూసుకోవాల్సి వస్తుంది. గ్రామానికి పడమర వైపున ఆర్అండ్‌బి రోడ్డు మార్జిన్ పశువుల పేడ,వ్యర్థాలతో నిండి పోయింది. ఫలితంగా దుర్వాసన వస్తుంది. కొందరు రోడ్డు మార్జిన్లలో మలవిసర్జన చేస్తున్నారు. ఫలితంగా దుర్గంధం వెదజల్లుతోంది. నిత్యం అధికారులు ఈ రహదారిలోనే రాకపోకలు సాగిస్తుంటారు. అయినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు.

ప్రతినెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లోభాగంగా అధికారులు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా చీపురు చేత పట్టి పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. స్థానిక మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి కూడా గ్రామాల్లో నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కూడా పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మంత్రి, కలెక్టర్, ప్రజాప్రతినిధులు పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇస్తున్నారు. స్థానిక అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలు రోగాలు, విషజ్వరాల బారిన పడుతున్నారు. పారిశుధ్యం పేరుకు పోవడంతో దోమలు రాత్రి, పగలు అనే తేడా లేకుండా దోమలు దాడి చేస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. దోమలకు నివారణకు అధికారులు ఎలాంటి చర్యలూ చేపట్టడం లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పేరుకు పోయిన పారిశుధ్యాన్ని తొలగించి రోగాల బారి నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న గుంజి సుబ్బారావు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని కందుకూరు రోడ్డు సెంటర్ వద్ద మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గంజి సుబ్బారావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సంస్థ శింగరాయకొండ చైర్మన్ రామలక్ష్మమ్మ మాట్లాడుతూ దాతల సహకారంతో తాము అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎండల తీవ్రత దష్ట్యా పాదచారుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరి కొన్ని చలివేంద్రాలను కూడా ప్రారంభిస్తామని తెలిపారు. కాసుల రామ్మోహన్ ఈ చలివేంద్రం ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలోమానవతా సేవా సంస్థ సభ్యులు మునగపాటి వెంకటరత్నం, మహాంకాళి నరసింహారావు,మారెళ్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, అరిబోయిన రాంబాబు, పూర్ణచంద్రరావు, చిట్టిబాబు,గుంజి రమణయ్య, జెవి.సుబ్బారావు, రామారావు, పెట్లూరి శ్రీనివాసమూర్తి, మానవతా సభ్యులు తదితరులు పాల్గొన్నారు


అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

వాహన చోదకులకు అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ

ద్విచక్ర వాహన చోదకులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోతే కఠిన చర్యలు తప్పవని శింగరాయకొండ ఎస్ఐ బి. మహేంద్ర హెచ్చరించారు. మండల పరిధిలోని కనుమళ్ల వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ వాహన చోదకులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. కారు నడిపే వారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

20,21 తేదీల్లో మాగుంట పర్యటన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 20, 21 తేదీల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈనెల 20న ఉదయం 8 గంటలకు తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30 గంటలకు ఒంగోలు టిడిపి కార్యాలయంలో నిర్వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలలో పాల్గొంటారు. 11 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలకు హాజరవుతారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. రాత్రి 7.30 గంటలకు తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఈనెల 21న ఉదయం 8 గంటలకు తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు ఒంగోలు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు మధ్యాహ్నం 1 గంటకు తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం ఐదు గంటలకు మార్కాపురంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే రథోత్సవంలో పాల్గొంటారు.


ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్న బాలకోటయ్య

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి మద్దిపాడు

మండల పరిధిలోని 22 పంచాయతీలకు చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు శుక్రవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు డాక్టర్ ఆనంద్ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు ఎన్ఆర్‌జిఎస్ కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్‌ల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఒక్కొక్క ఫీల్డ్ అసిస్టెంట్ 50 చొప్పున ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, హెల్త్ సూపర్ వైజర్ దరియా, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

24న మండల సమావేశం

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 24న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ వై. మహాలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నలమలపు అంజమ్మ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎంపిటిసి, సర్పంచులు, మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపిడిఓ మహాలక్ష్మి తెలిపారు.

సిసి కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఉప్పుగుండూరులో గ్రామస్తుల సహకారంతో ఏడు ప్రధాన సెంటర్లలో శుక్రవారం సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ బి శ్రీకాంత్ తెలిపారు. సిసి కెమెరాల ద్వారా గ్రామంలో నేరాలు జరగకుండా అరికట్ట వచ్చునని తెలిపారు. ఎక్కడైనా చోరీ జరిగితే సిసి కెమెరా పుటేజ్ ద్వారా నిందితులను గుర్తించి పట్టుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కనగాల శ్రీను, పెంట్యాల కోటి,నల్లూరి భాస్కరరావు, సెల్వం,జి. శేషగిరి,పెంట్యాల శ్రీనివాసరావు, పి.శ్రీకాంత్ ,బెల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాలేరు - బిట్రగుంట ఛానల్ చైర్మన్

గాంధీ చౌదరికి మాతృ వియోగం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం కలికివాయ గ్రామానికి చెందిన పీబీ ఛానల్ చైర్మన్ మందలపు గాంధీచౌదరికి మాతృ వియోగం కలిగింది. ఆయన తల్లి మందలపు సీతమ్మ (95) మతి శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు సీతమ్మ మతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పీబీ ఛానల్ చైర్మన్ మందలపు గాంధీ చౌదరి ఆరోగ్యం బాగాలేక హైదరాబాదులో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తన తల్లి మృతి వార్త కుటుంబ సభ్యుల ద్వారా తెలు సుకున్న గాంధీచౌదరి ఆసుపత్రిలో తల్లడిల్లి పోయారు. సీతమ్మకు నివాళులర్పించిన వారిలో టిడిపి మండల పరిశీలకులు మాధవరావు, మించాల బ్రహ్మయ్య, టిడిపి ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ, ఉమ్మడిశెట్టి రామారావు, గనిపినేని రవి చౌదరి, సుదర్శి ప్రసాదరావు , ఆవుల కోటేశ్వరరావు , పాకల సర్పంచి సైకం చంద్రశేఖర్, బత్తుల రాజగోపాల్ రెడ్డి, చామల ఉదయ శంకర్ రెడ్డి, పేముల బాబూరావు ఉన్నారు.


సీతమ్మ(ఫైల్)


నివాళులర్పిస్తున్న దామచర్ల పూర్ణచంద్రరావు

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పైనం మధు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పైనం మధుబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ అధిష్ఠానం అప్పగించిన బాధ్యతను సద్వినియోగం చేసుకొని జిల్లాలో పార్టీ బలోపేతానికి , పార్టీ పునర్ వైభవానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్‌షర్మిల రెడ్డి, డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా, బొద్దు సతీష్‌కు కతజ్ఞతలు తెలిపారు.




ప్రజాశక్తి సీనియర్ జర్నలిస్టు షేక్ ఖాజావలీ-రఫియా దంపతుల కుమారుడు షేక్ షౌకత్ అలీ-షేక్ హఫిజున్‌ల వివాహం (నిఖా) కనిగిరిలోని షాదీఖానాలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు పలువురు ప్రముఖులు, జర్నలిస్టులు హాజరై.. శుభాకాంక్షలు తెలిపారు.

- ప్రజాశక్తి, కనిగిరి



స్టీల్ గేట్ ప్రారంభిస్తున్న దాతలు తులసీ ప్రసాద్, అహల్య

ఆలయానికి స్టీల్ గేట్ బహూకరణ

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని రామన్నపేట పంచాయతీ రావూరుపేట శివారులోని శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి ఆలయనికి స్టీల్ రైలింగ్ గేట్ శుక్రవారం ఏర్పాటు చేశారు. దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేశాయిపేట పంచాయతీ దంతంపేటకు చెందిన దంతం కోటేశ్వరరావు, యశోదమ్మ జ్ఞాపకార్థం అల్లుడు, కుమార్తె పెరిశెట్ల తులసీ ప్రసాద్, అహల్యదేవి, మనవడు భార్గవ్, హరిణిశ్రీ, మనవరాళ్లు నితిక్ష, నీహాస్వి అమ్మవారి ఆలయ ముఖద్వారం వద్ద రూ.55వేల విలువైన స్టీల్ రైలింగ్ గేట్ ఏర్పాటు చేశారు. దేశాయిపేటకు చెందిన ఉమ్మిటి బాల శంకర్, ఆదిలక్ష్మి గేట్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయం ఇఒ పోతిని శ్రీనివాసరావు, మాజీ ధర్మకర్త బండ్లబాబు, మీసాల శ్రీనివాసరావు, దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు చింతా రాము, భూసం శ్రీనివాసరావు, పృధ్వి ఆదిశేషు, దోగుపర్తి రాజేష్, దేవన గంగాధరరావు, దేవన వెంకట శివ కుమార్ పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న చేనేత నాయకులు

చేనేత సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు మర్రివాడ వెంకటరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులకు శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికలకు ముందు, గెలిచిన తర్వాత కూటమి ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తాత్సారం జరుగుతుందని అన్నారు. చేనేత పథకాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పథకాల అమలు, చేనేత వృత్తి రక్షణకు కార్మికులు ఆందోళనకు సిద్ధం కావాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, చేనేత ఒక బడ్జెట్లో రూ.2వేల కోట్లు కేటాయించాలని, చేనేత పెన్షన్ రూ.6వేలు ఇవ్వాలని, చేనేత కార్మికులతో పాటు ఉపవృత్తుల వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌతరపు వెంకట రమణ, ఓరుగంటి వీర ప్రసాదు, కె రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు కుట్టు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - వేమూరు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ సౌజన్యంతో కుట్టు మిషన్ల ఉచిత శిక్షణ శనివారం ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపారు. తొలుత అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 7వ పోషణ పక్వాడలో భాగంగా పౌష్టికాహార పక్రోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభిస్తారని తెలిపారు. జంపని నుండి పోతుమర్రు వరకు విద్యుద్దీకరణ పనులు ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు హాజరు కావాలని కోరారు.

మహిళల ఆర్థికాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - వేటపాలెం

మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చేయడమే టిడిపి కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ్యులు మద్దూరి మాలకొండయ్య అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కమ్యూనిటీ హాల్ నందు కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. మహిళల్లో ఆత్మగౌరవం, ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో కుట్టు మిషన్ ఉచిత శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మహిళల్లో నైపుణ్యాభివృద్ధి పెంచే దిశగా కృషి చేస్తుందని అన్నారు. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజూ క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మెడబలిని రాజేష్ బాబు, ఎపిఎం కాటి అంజిబాబు, ఎఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్దనరావు, నాసిక వీరభద్రయ్య, బొగ్గుల పార్థసారథి, చప్పిడి వెంకట్రావు, ఉమ్మిటి శంకర్రావు పాల్గొన్నారు.



వేటపాలెంలో కుట్టు మిషన్ ఉచిత శిక్షణ ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

చీరాల : మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. మండలంలోని తోటవారిపాలెంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పరిపుష్టి కల్పించడమే లక్ష్యమన్నారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యం పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

క్యాథలిక్ మిషన్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే

ప్రజాశక్తి - వేటపాలెం

యేసుక్రీస్తు బోధించిన మార్గమే సర్వమానవాళికి మోక్ష మార్గమని ఆర్సిఎం చర్చి విచారణ గురువు టి కరుణాకర్ అన్నారు. గుడ్ ఫ్రైడే సూచికంగా ప్రభువైన యేసూక్రీస్తు శిలువ మోస్తూ పొందిన శ్రమలను కళ్ళకు కట్టినట్లుగా పురవిధుల్లో శుక్రవారం దర్శించారు. క్రైస్తవ ప్రజలు 40 రోజులు పాటు ఎంతో భక్తి శ్రద్దలతో ఉపవాసలతో పవిత్రంగా ఆచరించే శిలువ మార్గం ప్రత్యేక ఆకర్షణంగా ఉందని ఎఎంసి మాజీ చైర్మన్ మార్పు గ్రెగోరి అన్నారు. కార్యక్రమంలో జెఎంజె సిస్టర్స్ ప్రకాశమ్మ, రాజమ్మ, పెద్దలు మార్పు జార్జి, చేగూడి జాన్సన్, బీమవరపు అలెక్స్, మార్పు రోశయ్య, మార్పు బాలజేసు, మార్పు సుధాకర్, పిల్లి ఉదయ్, సలగల ప్రకాష్, ప్రదీప్, మేడికొండ శేషగిరిరావు, పెర్లి దావీదు, రాజారావు, ఆర్సిఎం యువత శ్యామ్, దిలీప్, సురేష్, చిన్న, నాని, సన్నీ, యెహోను, అబ్రహం, జేసునగర్, పొట్టిసుబ్బయ్యపాలెం, అక్కాయపాలెం, సిలోన్ కాలనీ, సెయింట్ ఆంథోనీ లెప్రసీ కాలనీ, రామచంద్రాపురం, సర్వోదయ కాలనీ క్రైస్తవ మహిళలు పాల్గొన్నారు.



వేటపాలెంలో శిలువ మోస్తున్న ఎంఎంసి మాజీ చైర్మన్ మార్పు గ్రెగోరి

యద్దనపూడి : స్థానిక ఎపిఫానియా క్రీస్తు లూథరన్ దేవాలయం నందు గుడ్ ఫ్రైడే సందర్భంగా భక్తి శ్రద్ధలతో ఉపవాసంలతో ఆరాధనలు చేశారు. రెవరెండ్ రిచర్డ్స్ పచ్చ, పాస్టరమ్మ మౌనిక పచ్చ, షీలా, సుహాసిని, మాజీ సైనికులు నల్లమద్ది నారాయణ పాల్, ప్రకాష్, మాట్లాడారు. అనంతరం చల్లని పానకం, శీతల పానీయాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనంతవరం పాస్టర్ రెవరెండ్ శాంత కుమార్, పాస్టర్లు ప్రసాద్, రాజశేఖర్, స్థాన్లీజోన్స్, రాజేష్, పాస్టరమ్మ సుధారాణి, చంద్ పాల్గొన్నారు.

చీరాల : యేసు క్రీస్తు లోక రక్షకుడని పలువురు పాస్టర్లు అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా వివిధ చర్చిల్లో ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మరియమ్మపేటలోని పునీత అంథోని ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో యేసు క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను వివరిస్తూ ఆర్ఓబి నుండి చర్చి వరకు పాదయాత్ర నిర్వహించారు. యేసుక్రీస్తు బోధించిన మార్గమే సర్వమానవాళికి మోక్ష మార్గమని ఫాదర్ జగన్, విద్యా సాగర్ అన్నారు. పట్టణంలోని స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చి, పలు ప్రార్థన మందిరాల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.



హెచ్‌పి గ్యాస్ గోడౌన్ వద్ద అగ్ని ప్రమాదాలపై అవగాహన

అగ్నిప్రమాదాల పట్ల అవగాహన

ప్రజాశక్తి - బాపట్ల

పెట్రోల్ బంకులు, గ్యాస్ గోడౌన్‌లో అగ్ని ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు చేపట్టేందుకు అగ్నిమాపక పరికరాలు ప్రతి క్షణం అందుబాటులో ఉంచుకోవాలని అగ్నిమాపక అధికారి వై వెంకటేశ్వర్లు చెప్పారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన శుక్రవారం పట్టణంలో కోన ఫిల్లింగ్ స్టేషన్, హెచ్‌పి గ్యాస్ గోడౌన్‌లో పనిచేసే సిబ్బందికి అగ్నిమాపక ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. వంట గ్యాస్ సిలిండర్లు అధికంగా ఉండే గ్యాస్ గిడ్డంగుల్లో, పెట్రోలు బంకుల్లో ఆకస్మికంగా అగ్ని ప్రమాదం సంభవిస్తే అగ్ని ప్రమాదాన్ని ఎదుర్కోనేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. పెట్రోలు బంకుల్లో చమురు ద్వారా అగ్ని ప్రమాదం సంభవిస్తే నీరు, ఫోం కాంపౌండ్‌ను ఉపయోగించి మంటలు ఆర్పే పద్ధతిని డెమో ద్వారా వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ సహాయక చర్యలు చేపట్టడంతోపాటు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. పేలు పదార్థాలు, సులభంగా దగ్ధమయ్యే వాటికి దగ్గర్లో నిప్పు లేకుండా చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌పి గ్యాస్ గిడ్డంగి సిబ్బంది, కొన ఫీలింగ్ స్టేషన్ సూపర్వైజర్లు, అగ్ని మాపక కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై వైసిపి పల్లె పడక

ప్రజాశక్తి - చెరుకుపల్లి

టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వైసీపీ ఇన్చార్జి డాక్టర్ గణేష్ పల్లె పడక ప్రారంభించారు. రేపల్లె నియోజకవర్గంలో మొట్టమొదటిగా గురువారం చెరుకుపల్లి మండలంలోని ఆళ్లవారిపాలెం, బాప్టిస్ట్ పాలెంలో పల్లె పడక శుక్రవారం నిర్వహించారు. గ్రామాల్లో పర్యటించి సంక్షేమ పథకాలు అందకపోవడం వలన గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల ప్రభుత్వ వైఫల్యాలను తెలివివరించారు. వైసిపి రాష్ట్ర నాయకులు లేళ్ల అప్పిరెడ్డి పల్లెనడక ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మోదుగుల బసవపునారెడ్డి, చెరుకుపల్లి వైసీపీ కన్వీనర్ దుండి వెంకట రామిరెడ్డి, చిత్రాల ఓబేదు, కాశి ప్రభాకరరావు, లంక వీర భాస్కరరెడ్డి, వంగర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



లేళ్ల అప్పిరెడ్డికి స్వాగతం పలుకుతున్న డాక్టర్ గణేష్

నేడు విద్యుత్తు నిలిపివేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

విద్యుత్తు మరమత్తుల కారణంగా శనివారం ఉదయం 7 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు భట్టిప్రోలులో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ శాంతకుమారి తెలిపారు. పెద్దపులివర్రు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో గోరిగపూడి, ఓలేరు, గౌడపాలెం, కన్నెగంటి వారిపాలెం గ్రామాల్లో, పెదలంక, పెసర్లంక గ్రామాల్లో కూడా సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

గుర్తుతెలియని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని పొన్నపల్లి పొలాల్లో 65నుండి 70ఏళ్ల వయస్సు కలిగిన వృద్ధుని మృతదేహాన్ని గుర్తించినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. పరిసర ప్రాంతాలకు చెందిన వ్యక్తయి ఉండవచ్చని, ఎవరైనా గుర్తిస్తే 9440900874 నెంబర్‌కు తెలియజేయాలని కోరారు. గమనించిన గ్రామస్థులు విఆర్ఒకు తెలియజేయడంతో విఆర్ఒ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



బోల్తా పడిన సురభి డైరీ పాలవాహనం

పాల వ్యాన్ బోల్తా పడి వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - పంగులూరు

సురభి డైరీకి చెందిన పాల వ్యాను శుక్రవారం ఉదయం మండలంలోని చందలూరు, తూర్పు కొప్పెరపాడు గ్రామాల మధ్య అదుపు తప్పి రోడ్డు పక్కనున్న మార్జిన్లో బోల్తా పడింది. జాగర్లమూడి వారిపాలెం వద్ద గల సురభి డైరీ నుండి పాల వాహనం పాలపదార్థాలతో చందలూరు మీదుగా చీరాల వెళ్ళేందుకు బయలుదేరింది. తూర్పు కొప్పెరపాడు దాటిన తర్వాత ఎదురుగా వస్తున్న కారుకు దారి ఇచ్చేందుకు పక్కకు రావడంతో అదుపుతప్పి మార్జిన్లో పడిపోయింది. ప్రమాదంలో వాహనంలో ఉన్న ఎన్ కళ్యాణ్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. ప్రాణాపాయ పరిస్థితి లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో అతనిని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

దయనీయ స్థితిలో పొగాకు రైతులు

- కూలి ఇవ్వలేని పరిస్థితిలో కౌలు రైతులు
- పొగాకు కొనుగోలు చేయకుంటే ఉద్యమం ఉధృతం
- రైతు నేతలు వి.కృష్ణయ్య, హరిబాబు హెచ్చరిక



మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు

ప్రజాశక్తి - ఇంకొల్లు

పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో నల్లబర్లీ పొగాకు తోపాటు తెల్లబర్లీ పొగాకు సాగు చేసిన రైతులు కూడా దయనీయ స్థితిలో ఉన్నారని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలేటి కృష్ణయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు అన్నారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయం వద్ద పొగాకు కొనుగోలుపై ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పొగాకు పండించిన రైతులతో శుక్రవారం సదస్సు నిర్వహించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు అధ్యక్షతన జరిగిన సభలో వలేటి కృష్ణయ్య మాట్లాడుతూ పొగాకు, జాబు సాగు చేసిన రైతులను, పర్చూరు అద్దంకి నియోజకవర్గాలతో పాటు నాగులుప్పల పాడు మండలం లో రైతులను కలిసినట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా ఎప్పుడూ చూడని విధంగా పొగాకు సాగు చేసిన రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే పొగాకు కొనుగోలుకు చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో పర్యటిస్తుంటే పొగాకు సాగు చేసిన రైతుల దయనీయ పరిస్థితి కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని అన్నారు. పొగాకు కొట్టుడైపోయినా కూడా ఆకు కొట్టిన కూలీలకు ఇప్పటికీ కూలి ఇవ్వలేని స్థితిలో కౌలు రైతులు ఉన్నారని అన్నారు. కౌలుతో కలిపి ఎకరాకు రూ.1.50 లక్షల పెట్టుబడి అయ్యిందని రైతుల తెలిపినట్లు తెలిపారు. ప్రస్తుతం నల్లబల్లి పొగాకు సాగు చేసిన రైతుకు ఇప్పటికి రూపాయి కూడా చేతికి రాలేదని అన్నారు. పొగాకు తోపాటు మిరప సాగు చేసిన రైతు పరిస్థితి అలానే ఉందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పంటలకు ధర లేక రైతులు విలవిల్లాడుతున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం పొగాకు కొనుగోలు చేయకుంటే రైతు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కౌలు రైతు సంఘం ప్రకాశం జిల్లా నాయకులు జె జయంతి బాబు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని నాగులుప్పలపాడు తదితర ప్రాంతాల్లో తెల్లబర్లీ పొగాకు ప్రస్తుతం కంపెనీకి తీసుకువెళ్లిన వేళ్లను వెనక్కు వేసే పరిస్థితి ఉందని అన్నారు. కంపెనీలు పొగాకు ఎందుకు కొనుగోలు చేయడం లేదని అడిగితే పొగాకు నిల్వ చేయటానికి గోదాములు లేవనే సాకు చెబుతున్నారని అన్నారు. నల్లబర్లి పొగాకు వేసిన రైతు పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. నల్లబర్లి కొంటారా లేదానే ఆవేదనలో రైతులు ఉన్నారని తెలిపారు. పోరాటాల ద్వారానే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. రైతు సంఘం నాయకులు సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ కలెక్టర్, ఉన్నత అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లినప్పటికీ స్పందించడం లేదన్నారు. గతేడాది క్వింటాలు రూ.15వేలకు నల్లబెర్లి కొనుగోలు చేసి ఈ ఏడాది ఇప్పటివరకు కొనుగోలు చేయలేదని అన్నారు. సాగు చేయమని ప్రోత్సహించిన కంపెనీలు ముఖం చాటేస్తున్నాయని అన్నారు. పంట ఎక్కువగా ఉందన్న సాగుతో కారు చౌకగా రైతుల వద్ద కొనుగోలు చేసేందుకు కంపెనీలు సిండికేట్ అయ్యారని ఆరోపించారు. రైతులు మాట్లాడుతూ పొగాకు సదస్సులో పాల్గొనే రైతుల అడ్రస్సులు కంపెనీలు సేకరిస్తున్నారని అన్నారు. సదస్సుకు వెళితే పొగాకు కొనుగోలు చేయమని బెదిరిస్తున్నట్లు తెలిపారు. కంపెనీలు, అధికారులు, నాయకులు బెదిరిస్తే రైతు సంఘం దృష్టికి తేవాలని రైతు సంఘం నాయకులు కోరారు. ఇంకొల్లు, పర్చూరులో పొగాకు కొనుగోలు చేయాలని సదస్సులు నిర్వహించాలని కోరారు. పార్టీలకు అతీతంగా రైతులు, కౌలు రైతులు ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాలని అన్నారు. సోమవారం నుంచి గ్రామాల్లోని సచివాలయాల వద్ద ధర్నా, అర్జీలు ఇవ్వాలని సూచించారు. రైతు సంఘం జిల్లా నాయకులు కందిమల్ల రామ కోటేశ్వరరావు, ఇంకొల్లు, అద్దంకి, పంగులూరు, నాగులుప్పలపాడు మండలాల రైతులు పాల్గొన్నారు.



ఆర్డీఓ చంద్రశేఖర్‌తో మాట్లాడుతున్న కాలనీ వాసులు

స్మశాన స్థలం పరిశీలన

ప్రజాశక్తి- చీరాల

ఓడరేవు, పిడుగురాళ్ల జాతీయ రహదారి 167ఎ నిర్మాణ పనుల్లో విజనగర కాలనీ స్మశానవాటిక స్థలాన్ని కోల్పోయామని గ్రామ పెద్దలు కలెక్టర్‌కు పిర్యాదు చేసిన నేపథ్యంలో ఆర్డీఓ చంద్రిశేఖర్ నాయుడు శుక్రవారం స్మశాన స్థలాన్ని పరిశీలించారు. గ్రామపెద్దలు, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు, గ్రామస్తులు కలిసి స్మశానవాటికకు వెళ్లే దారి గురించి, జాతీయ రహదారి నిర్మాణంకు కోల్పోయిన స్మశాన వాటిక స్థలం, కోల్పోయిన పంచాయతీ చెరువు స్థలంకు ప్రత్యామ్నయ స్థలం కేటాయించాలని కోరారు. తమ కాలనీకి 1985లో 8 ఎకరాలు స్మశాన వాటికకు కేటాయించారని తెలిపారు. ప్రత్యామ్నయ స్థలం చూపడంతోపాటు రాకపోకలకు దారిని ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పెద్దలు తేళ్ల లక్ష్మీ ప్రసాద్, తేళ్ల దేవదానం, తేళ్ల ప్రసాద్, దుడ్డు ఏసుపాదం, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు దుడ్డు వందనం, వంగెవరపు రమేష్, దుడ్డు వెంకటేశ్వర్లు, చుండూరి రమేష్ బాబు, తేళ్ల రాంబాబు, దుడ్డు విజయభాస్కర్, తేళ్ల అశోక్, తేళ్ల రామాబాబు పాల్గొన్నారు.

వ్యక్తిపై క్రికెట్ బ్యాట్‌తో దాడి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

వ్యక్తిపై క్రికెట్ బ్యాట్‌తో దాడి చేసి గాయపర్చిన సంఘటన మండలంలోని గూడవల్లిలో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన పల్లెకోన రాంబాబుపై పల్లెకోన భాస్కరరావు కుమారుడు విజయేంద్ర, అతని స్నేహితులు కలిసి క్రికెట్ బ్యాట్‌తో దాడి చేసినట్లు బాధితుడు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చేరి ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపాడు. రాంబాబు తల్లిని విజయేంద్ర దూషించాడని, దానిని అడిగినందుకు వెళితే తనపై క్రికెట్ బ్యాట్‌తో దాడి చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. దాసరి సాయి తేజ, మేపూరు వెంకట శివ, జాలాది దీపక్ తదితరులు దాడికి సహకరించారని ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

నీళ్లు లేకుండా ఇళ్ల నిర్మాణం ఎలా చేపట్టాలి?



నిర్మాణాలు నిలిచిపోయిన గృహాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రూ.లక్షలు వెచ్చించి జగనన్న కాలనీలో నీటి కోసం పైపులైన్ నిర్మాణం చేసినప్పటికీ లబ్ధిదారుల దరిచేరే పరిస్థితి లేదు. భట్టిప్రోలు గ్రామంలో సుమారు వెయ్యి మందికిపైగా లబ్ధిదారులకు గత ప్రభుత్వం నివేశన స్థలాలు కేటాయించింది. కానీ ఈ కాలనీలో కనీస వసతులు కల్పించలేదు. దీంతో గృహాలు నిర్మించుకు నేందుకు లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. ఈపాటికే నిర్మాణాలు పూర్తి చేసుకున్న పలువురు నివాసయోగంగా లేకపోవడంతో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోయిన పరిస్థితి నెలకొంది. కాలనీకి మౌలిక వసతులైన రహదారి, నీళ్లు లేవు. రహదారులకు నామ మాత్రంగా గ్రావెల్ పోసి వదిలేశారు. కాలనీ స్థలం మొత్తం మాగాణి భూమి, పల్లపు ప్రాంతంగా ఉండటంతో వర్షాకాలంలో రహదారులు సైతం మోకాటిలోతు నీటిలో మునిగిపోతూ ఉంటాయి. గత ప్రభుత్వ పాలనలో అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా కాలనీలో కనీసం 10శాతం కూడా గృహ నిర్మాణాలు పూర్తికాలేదు. ఈ ఏడాదైనా కూటమి ప్రభుత్వలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతమవుతాయని లబ్ధిదారులు భావించినప్పటికీ కార్యరూపం దాల్చలేదని వాపోతున్నారు.

పైపులైన్ నిర్మాణంలో అవినీతి

జగనన్న కాలనీలో పైపులైన్ నిర్మాణానికి ప్రభుత్వం, మండల పరిషత్ నుండి నిధులు మంజూరు చేసి గుత్తేదారునికి అప్పగించి పనులు జరిపించారు. కానీ పైపులైన్ నిర్మాణంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో గుత్తేదారు తన ఇష్టానుసారంగా నాసిరకం పైపులు వేయడంతో ఎక్కడికక్కడ పైపులు పగిలిపోయి నీళ్లు రోడ్లపైకి పారుతున్నాయి. కాలనీలో ఎలాంటి భూగర్భ జలాల బోరువసతి లేకపోవడంతో కాలనీ సమీపంలోని వాటర్ ట్యాంక్ నుండి కాలనీకి నీళ్లు సరఫరాకు అధికారులు చర్యలు చేపట్టారు. నిధులు ఉపయోగించినప్పటికీ లబ్ధిదారులకు ఉపయోగం లేకుండా పోయాయని ఆరోపిస్తున్నారు. వందల మంది లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉండే వాళ్లకోసం చేపట్టిన నీటి పథకం కాంట్రాక్టర్ల కక్కుర్తితో ఉపయోగం లేకుండా పోయా యని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

ఈ ఏడాదీ గృహాలు నిర్మించుకోలేమా?

ఈ ఏడాది ఫిబ్రవరి నెల వరకు జగనన్న కాలనీలో బురద, నీరు నిలబడి ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు అవకాశం కలగలేదు. ప్రస్తుత వేసవిలో ఇసుక, కంకర, ఇటుక వంటి మెటీరియల్ తరలించుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన నీళ్లు లేకపోవడంతో ఏమి చేయాలో దిక్కుతోచటం లేదని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది అధికారులు వెంటపడి ఇళ్లు నిర్మించాలని చెప్పడంతో నీటిని కొనుగోలు చేసుకుని, అప్పు చేసి మరీ కొంతమేర నిర్మాణాలు చేపట్టగలిగామని, ప్రతి ఏట నీటిని కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకునే స్తోమత తమకు లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన నీటి వసతి కల్పించాలని కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కోటా శ్రీనివాసరావు మాట్లాడుతూ జగనన్న కాలనీలో నీళ్లు అందని మాట వాస్తవమే అన్నారు. దీనికి రూ.5లక్షలతో హోసన్న మందిరం వద్ద బోర్డు చేసి కాలనీకి నీళ్లు ఇచ్చే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



నీరు వృధాగా పోతూ ఛిద్ర మైన రహదారి



భట్టిప్రోలు జగనన్న కాలనీ



మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వేమవరంకు చెందిన ఇద్దరు యువకులు గురువారం రేపల్లె మండలం పెనుమూడి వద్ద కృష్ణా నదిలో దిగి మృతి చెందారు. యువకుల మృత దేహాలకు వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. మృతి చెందిన యువకుల కుటుంబా లకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

కొమరనేనివారిపాలెంలో చోరీ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని కొమరనేనివారిపాలెంలో గురువారం రాత్రి దొంగతనం చోటుచేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన ఎర్రా వెంకట సుబ్బయ్య ఇంట్లో దొంగతనం జరిగిందని ఎస్ఐ మాల్యాద్రి తెలిపారు. గ్రామానికి చెందిన వెంకట సుబ్బయ్య మేనత్త చనిపోవడంతో కుటుంబ సభ్యులతో చూడడానికి వెళ్ళినప్పుడు దొంగతనం చోటుచేసుకుందని తెలిపారు. బీరువా పగలగొట్టి 15 సవర్ల బంగారం, రూ.10వేల నగదు, పెద్ద టీవీ అపహరించి తీసుకువెళ్లినట్లు తెలిపారు. వెంకటసుబ్బయ్య గత కొంతకాలంగా చీరాలలో నివాసం ఉంటున్నారని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. దొంగతనం జరిగిన ఇంటిని డిఎస్పి రామాంజనేయులు పరిశీలించారు. క్లూస్ టీం ఆనవాళ్లు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వేసవిలో దొంగతనాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ కవితా శ్రీ

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి- చీరాల

మున్సిపాలిటీ పరిధిలోని తూర్పుకాపులవీధి అంగన్‌వాడి కేంద్రంలో పోషణ పక్వాడ శుక్రవారం నిర్వహించారు. అంగన్‌వాడి సూపర్వైజర్ కవితాశ్రీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహార లోపాలను తగ్గించడంతో పాటుగా ఆరోగ్యం మెరుగు పర్చేందుకు ప్రతి ఏటా పోషణ, పక్వాడ నిర్వహిస్తుందని అన్నారు. ఈ నెల 8నుంచి 22వరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడి కార్యకర్తలు ఇంద్రాణి, గ్లోరీ, పద్మలత, శైలజ, ఎఎన్ఎం సత్యవేదం, హెచ్‌వి వసంతవల్లి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని చిన్నకొత్తపల్లిలో రైస్ మిల్లుకు విద్యుత్ సరఫరా సరి చేసేందుకు అత్యవసరంగా సాధునగర్ ఉపకేంద్రం నందు విద్యుత్తు నిలుపుదల చేయగా స్థంభం ఎక్కిన సమయంలో క్రిందపడి మృతి చెందినట్లు విద్యుత్ అధికారులు ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ షాక్ తగలడంతో పులి నెహెమియా (40) అక్కడికక్కడే మృత్యువాత పడినట్లు స్థానికులు చెప్పుకుంటున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రైవేటుగా పనులు చేసుకునే వ్యక్తి మృతి చెందడం బాధాకరమని గ్రామస్తులు వాపోతున్నారు. విద్యుత్ ఎడిఇ దామోదరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక వైద్యశాలకు తరలించారు.



'వక్ఫ్' ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి దినపత్రిక ప్రచురించిన 'వక్ఫ్' ప్రత్యేక సంచికను మార్కాపురంలో ఆవిష్కరిస్తున్న ముస్లిం సోదరులు..

- ప్రజాశక్తి, మార్కాపురం రూరల్



ప్రజాశక్తి ప్రచురించిన వక్ఫ్ ప్రత్యేక కాపీలను పంచుతున్న రాయళ్ళ మాలకొండయ్య

వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

సిపిఎం నాయకుడు రాయళ్ళ మాలకొండయ్య

ప్రజాశక్తి-వెలిగండ్ల

వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించడాన్ని సిపిఎం వ్యతిరేకిస్తున్నట్లు ఆ పార్టీ మండల నాయకుడు రాయళ్ళ మాలకొండయ్య తెలిపారు. వెలిగండ్ల బస్టాండ్ సెంటర్ మరియు వెలిగండ్ల మండల పరిధిలోని పలు గ్రామాలలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు సంబంధించిన వివిధ అంశాలతో ముద్రించిన ప్రజాశక్తి ప్రత్యేక సంచికను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగంపై, మైనారిటీల హక్కులపై దాడి చేస్తుందని తెలిపారు. ముస్లిం మైనార్టీలకు మద్దతుగా నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారన్నారు. భక్తితో దానం చేసే ఆస్తి, మసీదులు, విద్యాసంస్థలు, అనాధాశ్రమాలు వక్ఫ్ బోర్డు ద్వారా సంరక్షించబడుతున్నాయని తెలిపారు.

అగ్నిప్రమాదాల పట్ల

అప్రమత్తంగా ఉండాలి

అగ్నిమాపకశాఖ అధికారి వెంకటరావు

ప్రజాశక్తి-కొండపి

అగ్నిప్రమాదాల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖాధికారి సిహెచ్.వెంకటరావు తెలిపారు. కొండపిలోని హెచ్‌పి గ్యాస్ గోడౌన్, హెచ్‌పి పెట్రోల్ బంక్,ఐఒసి పెట్రోల్ బంకు వద్ద అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ వేసవిలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. గ్యాస్ గోడౌన్లు, పెట్రోల్ బంకుల వద్ద సిఒటును అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలన్నారు. ప్రమాద సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున పెట్రోల్ నింపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.అనంతరం కరపత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది, గ్యాస్ గోడౌన్లు, పెట్రోల్ బంకుల యాజమాన్యాలు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు



భగీరథ కెమికల్స్ ఇండస్ట్రీస్‌లో ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అగ్నిమాపక అధికారులు

ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలు మండలం చెరువుకొమ్ముపాలెం గ్రామంలోని భగీరథ కెమికల్స్ ఇండస్ట్రీస్ వద్ద అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. ఇండస్ట్రీస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు అగ్ని ప్రమాదాల రకాలు, కెమికల్ ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అగ్నిమాపక అధికారులు వివరించారు. పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలి, బాయిలర్స్ వద్ద జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు పొగ పీల్చుకొని స్పృహ తప్పి పడిపోయిన కార్మికులను ఏవిధంగా రక్షించాలి, వారికి ముందుగా ప్రథమ చికిత్స చేయాలనే విషయాలపై డెమో ద్వారా అవగాహన కల్పించారు. గృహాలలో జరిగే అగ్ని ప్రమాదాలు, వంటగ్యాస్, ఆయిల్, ఎలక్ట్రికల్ ఫైర్స్ వంటివి జరిగినప్పుడు ప్రాథమిక దశ లోనే ఫైర్ ఎగ్జాటర్స్‌ను ఉపయోగించి ప్రమాదాన్ని ఏవిధంగా నివారించవచ్చో అవగాహన కల్పించారు. ఒంగోలు అగ్నిమాపక కేంద్రంలోని రెస్క్యూ టెండర్ ఉపయోగాలు, అందులోని పరికరాలు పనిచేసే విధానాన్ని డెమో ద్వారా చూపించారు. వారోత్సవాలలో భాగంగా సిబ్బందికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక అధికారి కె.శ్రీకాంత్ రెడ్డి, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వి.శ్రీనివాసుల రెడ్డి ,ఒంగోలు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది, భగీరథ కెమికల్స్, ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.చంద్రశేఖర్, జనరల్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాసరావు, ఎల్.వెంకట రామయ్య, కె.హరి బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొండపిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు

సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-సింగరాయకొండ

మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్‌సి వర్గీకరణ 30 సంవత్సరాల తర్వాత తీరింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10 నెలలు కాలంలోనే ఆర్డినెన్స్ రూపంలో ఎస్‌సి వర్గీకరణ చేసినందుకు ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్‌సి వర్గీకరణ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఎస్‌సి నాయకులు పోతురాజు, గర్నెపూడి సుబ్రహ్మణ్యం, పానుగోటి శ్రీహరి, బిటిడిపి నాయకుడు మంచు మాలకొండయ్య, రావినూతల ఏడుకొండలు, తాటిపర్తి ప్రసాదు, రావినూతల శ్రీను, శ్రీనివాసులు,న చిన్న కొండయ్య, మనం నరేష్, గౌడ్ పేరు కిషోర్, రావినూతల జయ కుమార్, డొక్కా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలిండియా స్థాయి ఎడ్ల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సారథ్యంలో టిడిపి ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌వికెపి కళాశాల మైదానంలో ఆలిండియా స్థాయిలో ఒంగోలు జాతి వృషభ రాజుల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంతోషం కోసం మూడు రోజుల పాటు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలి రోజు ఆరు పండ్ల విభాగం ఎడ్లకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం టిడిపి పోల్ మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇన్‌ఛార్జి కందుల రామిరెడ్డి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పి.వి.కష్టారావు, మాలపాటి వెంకటరెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, డి.వి. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎడ్ల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందుల

కంటి ఆపరేషన్లకు గుంటూరు తరలింపు

ప్రజాశక్తి - మద్దిపాడు

మద్దిపాడు ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో కొందరికి కంటి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించారు. అందులో భాగంగా 37 మందిని గుంటూరు జిల్లా పెదకాకానిలోని శంకర్ నేత్రాలయానికి శుక్రవారం తరలించారు. మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నుంచి ప్రత్యేక బస్సులో గుంటూరు తరలించారు. ఈ సందర్భంగా వారికి అల్పాహార ప్యాకెట్లు, వాటర్ బాటిళ్ళ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది జయరాజు, చిరంజీవి, దరియా, బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.



కంటి ఆపరేషన్లకు తరలిస్తున్న వైద్యసిబ్బంది



పూజలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

హైస్కూల్‌లో వేదిక నిర్మాణానికి ఉపాధ్యాయుడి వితరణ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

స్థానిక డిఆర్ ఆర్‌ఎం హైస్కూల్‌లో డయాస్ (వేదిక) నిర్మాణానికి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు చావలి రమణయ్య ఆర్థిక సహాయం అందజేశారు. పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వేదిక పైకప్పు నిర్మాణం కోసం శుక్రవారం రూ.లక్ష రూపాయలు అందజేశారు. అనంతరం పాఠశాలలో నిర్మాణ పనులకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చావలి రమణయ్య మాట్లాడుతూ 40 ఏళ్ల పాటు పాఠశాలలో సేవ చేసిన తనకు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రమణయ్యను పూర్వ విద్యార్థి శివప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.వెంకట్రావు, సీనియర్ ఉపాధ్యాయుడు లక్ష్మీ నారాయణ, అగ్నిమాపక మాజీ అధికారి ఆంజనేయులు, ఈపూరు శివప్రసాద్, అప్పారావు , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.